# మీరు బడి నుంచి ఏమి నేర్చుకోవాలి?

చినవీరభద్రుడు




ఎమెస్కో



అసలు మనం బడికి ఎందుకు వెళ్ళాలి?

బడిలేకపోతే బాగుణ్ణనిపిస్తుంది కదూ.
ఒక్క క్షణం ఆలోచిద్దాం.

ఈ ప్రపంచంలో ఇల్లుమాత్రమే ఉండి బడి లేకపోతే ఎలా ఉంటుంది?
అప్పుడు మనకి ప్రపంచమంతా రెండు రకాలుగా విడిపోయి కనబడుతుంది.

మనకి బాగా తెలిసినవాళ్ళూ, అస్సలు తెలియనివాళ్ళూ అని.
మన ఇంట్లోవాళ్ళంతా మనకి బాగా తెలిసినవాళ్ళు.

మన ఇంటికొచ్చేవాళ్ళు కూడా బాగా తెలిసినవాళ్ళే అయుంటారు.
తక్కిన వాళ్లంతా మనకి బొత్తిగా తెలియనివాళ్ళయి ఉంటారు.